


About Koumudi web magazine; The standards that you elevated it to, in such a short times speaks volumes of your dedication to the cause of telugu literature and encouraging the creativity of writing amongst the expatriates and also young and upcoming writers from all over the world. It is a shame that I do not make to read all the articles except a few that i am deeply interested, but I know I can spend all my retirement time reading it. I am particularly grateful to Kanthi for supporting you in this great endeavor. The thoughts expressed by the authors are so close to reality at the same time touch our hearts in more ways than we can express.

***Dr.Gopal Nemana***
***Sacramento, CA***

I can keep looking at this cute front page forever.

When I was young I used to wait for the outside cover and inside cover pictures of Yuva.
Now I wait to see the cover page of Koumudi. And yes, the top page kavitha is so beautiful

Thanks for these free treats.
I don't know how to put it but,
"Data, sukhibhava"

***Shanti Konda***
***San Jose, CA***

కౌముది మార్చి సంచిక చదివి ఆనందించాను. నా ప్రియ మిత్రులు శ్రీ వేమూరి సత్యనారాయణ గురించిన వ్యాసం నన్ను ఆకట్టుకుంది. జ్యోతి సంపాదకులుగా ఆయన నా కందించిన ప్రోత్సాహం మరువరానిది. బహుముఖ ప్రజ్ఞాశాలి ఐన ఆయన గొప్ప హ్యూమరిస్టు కూడా. నేను స్వాతి కార్టూనిస్టు అని గొప్ప చెప్పుకుంటాను కానీ నాకు ఆయన నడిపిన జ్యోతి పత్రికలోనే నా కార్టూనిస్టు పునాదులు గట్టి ఐనాయి.

*జయదేవ్*
*చెన్నై*

Koumudi is becoming more and more fantastic...with each issue.

Great Job....Hats off to You Sir..and Madam...

***Ramana Balantrapu***
***Sana'a – Yemen***

Also, I missed to tell about "Uusulade oka jabilata".Generaly I will not sit before computer for more than one hour. But, on the day I have opened the book, I could not stop till it completed. Of course, thanks to Andhrajyoti weekly Sunday edition, in which I could get this address and shared the happiness with all I feel desired. Once again thank you,

With best regards,
***Achyuta Valli***

మార్చి నెల కౌముది ఇ-మెయిల్ రాగానే వసంతమాసపు పచ్చదనం కళ్ళముందు, మనసులోనూ మెదిలింది. ఎక్కడా ఉగాది అన్న మాట రాకుండా ఉగాది గురించి మంచి కవిత వ్రాసారు.

*కె.వి.శ్రీలత*

*సింగపూర్*

ఋతువుల్ని కాలచక్రపు ఇరుసుతో పోల్చడం బావుంది. 'ఇరుసు' అన్న మాట విని ఎన్నాళ్ళైందండీ!? మర్చిపోతున్న పల్లెపట్టు తెలుగు పదాలని ఇలా అప్పుడప్పుడు గుర్తు చేస్తుండండి (కిందటి నెల మీరు వాడిన 'డొంకదారి' కూడా ఇలాంటిదే)

*పసుపులేటి సత్యప్రసాద్*

*హిన్స్‌డేల్, ఇల్లినాయిస్*

ఉగాది సంచిక ముఖచిత్రం ఆహ్లాదకరంగా ఉంది. ఉగాది బాల ముఖంలోని ప్రశాంతత, అటూ ఇటూ అలంకరించబడిన అరటి చెట్లూ, మంగళప్రదమైన కలశాలూ..ఒక్కసారి మనసు మావూరి దేవాలయానికి వెళ్ళి, ఉగాది పంచాంగ శ్రవణం రోజుల్ని గుర్తుకుతెచ్చింది. ఇలా ప్రతి నెలా ఏవో జ్ఞాపకాలతో మాకు మా వూరిని చూపిస్తున్నారు. ధన్యవాదాలు.

*కడియాల విజయమోహన్*

*ఆల్ఫారెట్టా, జార్జియా*

ఈ నెల ముఖ చిత్ర కవిత భావస్ఫోరకంగానే కాక భావ గర్భితంగా కూడా ఉంది. కాలపు ఋతువుల్నీ, జీవితంలోని అనుభవాలనీ పోల్చి చూపించిన విధానం నచ్చింది. మన జీవన సత్యాలన్నీ ప్రకృతిలోనే ఉన్నాయేమో.

*ఎల్.బి.చంద్రలీల*

*కెనడా*

ఎప్పటిలానే ఈ నెల సంపాదకీయం కూడా ఎవరో ఆత్మీయులు పక్కన కూర్చుని మాకు మంచి మాటలు చెబుతున్నట్లుంది.. చాలా ఆలోచింపచేయడమే కాక ఆత్మవిమర్శకి కూడా సహకరించాయి మీ సలహాలు .

*వై.వి.చంద్రలత*

*చెన్నై*

అందరిలా రాజకీయాల జోలికి పోకుండా, జీవితంలో ఆచరించదగినవీ, ఉత్తమ జీవనానికి అవసరమైనవి ఐన భావాలతో మీరు రాస్తున్న సంపాదకీయాలు బావుంటున్నాయి. చదివిన వెంటనే ఆఫీసులో మా కొలీగ్స్‌తో వీటి గురించి చర్చిస్తుంటాను.

*గరిమెళ్ళ నరసింహా రెడ్డి*

*ఎడిసన్, న్యూజెర్సీ*

మీ సంపాదకీయాలు కూడా చిన్న పుస్తకరూపంలో లైబ్రరీలో పెట్టండి

*భమిడిపాటి శిరీష*

*హైదరాబాదు*

ఈనెల విడుదల చేసిన పుస్తకాలు నచ్చాయి. ముఖ్యంగా 'విజేత' చాలా ఆసక్తికరంగా ఉంది. అవి సీరియల్‌గా వచ్చిన రోజుల్లో మిస్ అయ్యాను. ఇలా పుస్తకరూపంలో ఉండేసరికి ప్రింట్ తీసుకుని ఒకేసారి చదవడానికి, దాచుకోడానికి కూడా బావుంది.

*శాంతిశ్రీ ముక్కామల*

*సిన్సినాటి, ఒహాయో*

ఇంటింటా గ్రంధాలయం అని ఏ ముహూర్తాన మొదలు పెట్టారో కానీ నిజంగానే మా ఇంట్లో ఒక చిన్న లైబ్రరీ రూపుదిద్దుకుంటోంది. ఇంటికి వచ్చిన వాళ్ళు చూసి ఇవన్నీ ఎక్కడివి అని అడుగుతున్నారు. మీ సాహితీ సేవకి జోహార్లు.

*మాడుగుల శ్రీమన్నారాయణ*

*యు.కె*

వేమూరి సత్యనారాయణ గారి గురించిన ప్రత్యేక వ్యాసం బావుంది. ఇలా ఎంతమంది ఎన్ని సంస్థల వెనుక బ్యాక్ బోన్స్ గా వున్నారో కదా. చాలా ఇంట్రెస్టింగ్‌గా వుంది.

*మాదిరాజు కార్తికేయ*

*టంపా, ఫ్లోరిడా*

'స్వాతి' పత్రిక పుట్టుపూర్వోత్తరాల గురించి మొదటి సారి కౌముదిలోని వసుంధర గారి వ్యాసం ద్వారానే తెలుసుకున్నాం. గుడ్ ఆర్టికిల్..!

*రాజబాబు కేశినేని*

*విజయవాడ*

'కదిలేది కదిలించినట్లు హృదయాన్ని మరేదీ కదిలించలేదు' గొల్లపూడి గారి 'వెన్నెల కాటేసింది' లోని ఈ వాక్యాలు బాగా నచ్చాయి. గుర్తుంచుకోదగిన వాక్యాలని మీరు హైలైట్ చేస్తున్న విధానం మాకు బాగా నచ్చింది. చిన్నప్పుడు వివిధ పత్రికల్లో వచ్చిన కొటేషన్స్‌ని ఒక పుస్తకంలో కాపీ చేసుకునే అలవాటు ఉండేది. ఇప్పుడు గొల్లపూడి గారి సీరియల్ చదువుతుంటే మళ్ళా అలా చేస్తున్నాను. మంచి కథ, చక్కటి నడక..

*కుదరవల్లి సంధ్యారాణి*

*అల్బనీ, న్యూయర్క్*

'వెన్నెలకాటేసింది' లోని ఈనెల ఎలుగుబంటి ఎపిసోడ్ చదువుతుంటే మేమూ అడవుల్లోకెళ్ళిపోయినట్లనిపించింది. మారుతి రావు గారి స్క్రీన్‌ప్లే బేస్డ్ రచనా శైలి మాకు చాలా విపులంగా అన్నింటినీ కళ్ళముందు చూపిస్తోంది.

*బెల్లంకొండ నాగలక్ష్మి*

*రాజమండ్రి*

మల్లాది గారు మళ్ళీ మమ్మల్ని సస్పెన్స్‌లో ముంచెత్తుతున్నారు. ముగింపు వచ్చే సంచికలో అన్నారు.. పైగా ఊరిస్తూ 'ఊహకందని ముగింపు' అనికూడా శెలవిచ్చారు. ఇంతకీ అచ్యుతం ఎవర్ని నిజంగా ప్రేమిస్తున్నాడు? ఎవర్ని పెళ్ళి చేసుకుంటాడు? 35 సంవత్సరాల క్రిందటే ఇంతటి సస్పెన్స్ సాంఘిక నవల వచ్చిందంటే ఆశ్చర్యంగా వుంది.

*అనంతవరపు పాపారావు*

*కాకినాడ*

'చావు తప్పితే చాలు' బాగా వేగం అందుకుంది. చిక్కు ముళ్ళు ఒక్కొటొక్కటే పడుతున్నాయి. మీరు ఈ నెల విడుదలచేసిన 'మొదటి సినిమా' పుస్తకంలో అన్నే మోహన్ గాంధీ గారి ఇంటర్వ్యూలో ఈ 'చావు తప్పితే చాలు' నవల' సినిమా గా మొదలై ఒక షెడ్యూల్ షూటింగ్ కూడా జరిగి ఆగిపోయిందని చదివాను. అదీ శోభన్ బాబు హీరోగా. సినిమా పూర్తయి విడుదలై ఉంటే ఎలా ఉండేదో!?

*బులుసు శాయోజీ రావు*

*లెక్సింగ్టన్, కెంటుకి*

రాకెట్లు భూవలయాన్ని ఛేదించుకుని అంతరిక్షంలోకి దూసుకుపోయినట్లు సీరియల్స్ అన్నీ మంచి వేగం అందుకున్నాయి. 'శివాని' లో వాళ్ళ నాన్నగారి గురించిన సర్‌ప్రయిజ్ సీక్రెట్ తెలియడం, 'పడమట సూర్యోదయం' లో వయసు మీరిన వేళ జరిగే దాగుడు మూతలు.. - అన్నీ మళ్ళీ నెల ఎప్పుడు వస్తుందా అనేలా చేస్తున్నాయి.

*జె.యు. కల్యాణకృష్ణ*

*యూనియన్ సిటీ, కాలిఫోర్నియా*

'పడమట సూర్యోదయం' లో ఒంటరి మహిళకెదురయ్యే అనుభవాలు, ఆమె మానసిక స్థితిగతుల విశ్లేషణ చాలా బాగా రాస్తున్నారు. ముఖ్యంగా చివరలో పేసిన వాక్యం 'తేనెపట్టుని కదిపినట్లుందామెకు' మమ్మల్ని ముందేమి జరగబోతోందోనన్న ఉత్కంఠకి గురిచేస్తోంది. మళ్ళీ నెలవరకూ వెయిట్ చెయ్యకుండా ఈ సీరియల్స్ మాత్రం త్వరగా మా కందించే మార్గమేమైనా ఉంటే చూడకూడదూ!?

*కావూరి బసవపూర్ణయ్య*

*ఆన్ ఆర్బర్, మిచిగన్*

ఈ నెల కథలన్నీ మనసుల్ని కదిలించేవే. 'ఏడు కొండల వాడిని ఏమి కోరేను?' కాస్త శ్రీరమణ గారి 'మిథునం' ఛాయల్లో సాగినా తనదైన సొంతనడకతో , హృదయాల్ని పిండేసే ముగింపుతో మమ్మల్ని కట్టుకుంది.

*టి.సంధ్యాకుమారి*

*ఒంగోలు*

'గమ్యం లేని ప్రయాణాలు..' కథ బావుంది. 'గమ్యంలేని ' అనేకంటే 'మలుపుతెలియని ప్రయాణాలు' అంటే బావుండేదేమో. ఎవరి ప్రయారిటీస్ ఎప్పుడు ఎలా మారుతాయో అన్న విషయాన్ని రచయిత చాలా సెన్సిటివ్ గా చెప్పారు. మా అభినందనలు.

*షర్మీలా శకుంతల*

*ఆస్ట్రేలియా*

'ఊహాచిత్రం' కథ మాకు బాగా నచ్చింది. ముఖ్యంగా ముగింపు. భర్త దృష్టిలో, మరణించిన ఆమె ఔన్నత్యాన్ని కాపాడ్డం అన్న పాయింట్ ని చాలా సటిల్ గా చెప్పారు. రచయిత్రికి కంగ్రాచ్యులేషన్స్.

*చేకూరి రాజేంద్రప్రసాద్*

*సుగర్ లాండ్, టెక్సాస్*

'కాగితం ముక్కలు - గాజు పెంకులు' కథ బుచ్చిబాబు గారి విశ్వరూపాన్ని మరో సారి మాకళ్ళ ముందు సాక్షాత్కరింపచేసింది. ఊహకందని ముగింపు చదివాక మళ్ళీ మొదటి నుంచీ రెండు మూడు సార్లు చదివాను. ఈ కాలం కథా రచయితలు ఇలాంటి కథా రచనా విధానాల్ని బాగా కళింపుచేసుకోవాలి. ఎంతో సెన్సిటివ్ ముగింపు. మామూలుగా మొదలై, బీభత్సంలోకి వెళ్ళి కరుణ రసంతో కథని ఒడ్డుకి చేర్చడం పాఠకుల మనసుల్లో శాశ్వత ముద్ర వేస్తుందని బుచ్చిబాబు గారు ఎప్పుడో నిరూపించారు . ఇంత చక్కటి కథని మళ్ళి మాకందించిన 'కౌముది' కి ఎప్పటిలాగే కృతజ్ఞతలు.

*ఎస్.ఎస్.కె.ఎన్. మృత్యుంజయ శాస్త్రి*

*గుంటూరు*

కొత్తశీర్షిక 'కథాసాగర మథనానికి' హృదయపూర్వక స్వాగతం. మంచి కాన్సెప్ట్. వచ్చే నెలలో రాబోయే మొదటి ఎపిసోడ్ కోసం ఎదురు చూస్తాము.

*తెన్నేటి పద్మ ప్రియ*

*హరారా*

'మదన్' గారి మొదటి సినిమా వ్యాసంతో మరో సారి మీరు 'కృషితో నాస్తి దుర్భిక్షం' అన్న సూక్తిని సోదాహరణంగా మా ముందుంచారు. చాలా ఆసక్తికరంగా వుంది. ఈ యంగ్ డైరెక్టర్ కి మా అభినందనలు.

కాశీనాథుని సత్యశ్రీనివాస్

వైజాగ్

హరిప్రియ గారు ఎంచుకున్న 'ఒకటే జననం..' పాట విశ్లేషణ సమంజసంగా వుంది. వీరి విశ్లేషణలు బాలెన్స్డ్ గా వుంటున్నాయి. 'చీల్చి చెండాడం' అన్న స్కీమ్ కాకుండా 'ఎక్కడ ఎంత మంచి ఉంది' అన్న ధోరణిలో సాగుతున్న ఈ వ్యాసాలు, మిగతా కౌముది కాన్సెప్ట్ కి సరిగ్గా సరిపోతున్నాయి. ఆడియో కూడ జతచేయడం చాలా సౌకర్యంగా ఉంటోంది.

కోసూరు రాధాప్రసూన

బెర్లిన్, జెర్మనీ

ఈ నెల 'మాతృదేవోభవ' ఎప్పటిలానే మా మనసుల్ని కదిలించింది. ప్రపంచం నలుమూలల నుంచి ఇలాంటి ఆర్టికిల్స్ సేకరిస్తున్న 'కౌముది' ని ఎంత పొగిడినా తక్కువే.

పి.వి.చలపతి రావు

ఐడాహో

వంగూరి చిట్టెన్‌రాజు గారు ఇక్కడ నిర్వహించిన సాహితీ సదస్సుకు వెళ్ళాను. వారన్నట్లే కాస్త సన్మానాల డోస్ ఎక్కువైనట్లనిపించింది. ఆయన కూడా విషయం గ్రహించడమే కాక తన 'అమెరికాకమ్మ' కథల్లో ప్రస్తావించడం ఆయన నిజాయితీని సూచిస్తోంది.

పర్వతనేని శివరామ్

కెనడా

చిట్టెన్‌రాజు గారు సాహితీ సభల్లో ఎంతో మందిని సన్మానించామని వ్రాసారు , ఫోటోల్లో కూడా చూసాము. మరి మీ రచనలని వదిలిపెట్టకుండా నెలనెలా చదువుతున్న మాలాంటి వాళ్ళకి 'ఉత్తమ పాఠకులు' గా సన్మానం ఎప్పుడు చేస్తారు!?

ఎ.ఎస్.గంగాధర్

డిట్రాయిట్

ఈ నెల టేకిట్ ఈజీ కడుపుబ్బ నవ్వించింది. పాయింట్ చిన్నదే ఐనా ఫణికుమార్ గారు దాన్ని విస్తరించిన విధానం, అంత టెంపోతోనూ ముగించిన పద్ధతి బావుంది. మళ్ళీ నెలలో ఏ టాపిక్ వస్తుందా అని ఎదురు చూసేలా చేస్తున్నారు. గుడ్ జాబ్ ఫణిగారు..

పొన్నలూరి కాంతారావు

అబుదాబీ

'కాలమ్ దాటని కబుర్లు' కూడా మీరు హాస్యవల్లరి కిందికి మార్చవచ్చేమో. రమణి గారి సున్నితమైన హాస్యం మమ్మల్ని బాగా నవ్వించింది. 'తొక్కలోది' అనే మాట చాలా సార్లు విన్నదేకానీ దాన్ని వివిధ సందర్భాలకి అన్వయించిన తీరు అమోఘంగా ఉంది.

*కామినేని సత్యప్రకాశ్*

*రాజమండ్రి*

వేదుల సుభద్రగారి 'అగ్రహారం కథలు' చక్కటి సింగిల్ ఎపిసోడ్ టి.వి. కథల్ని చూస్తున్నట్లు ఉంది. ఒక గ్రామీణ వాతావరణం, అందులోని అమాయకమైన పాత్రలు, కరుణ రసాత్మకమైన ముగింపూ కథకి పరిపూర్ణత చేకూరుతోంది. ఈ రచయిత్రి కలం నుంచీ మరిన్ని మంచి రచనలని ఆశిస్తూ..

*రామినేని శ్రీలత*

*హైదరాబాదు*

టి.శ్రీవల్లీ రాధిక గారి కవిత అద్భుతంగా ఉంది. ఈ క్రింది వాక్యాలు పదే పదే చదివాను

*"కొలవగలిగిన ప్రతిదాన్నీ*
*గెలవగలమన్న మన సిద్ధాంతాన్ని*
*అది వెక్కిరిస్తుంది*
*విభజించగల వాటన్నింటినీ*
*పాలించగలమన్న*
*మన నమ్మకాన్ని*
*అది వమ్ము చేస్తుంది"*

గ్రేట్ పీస్ రాధిక గారు..

*ఓలేటి పార్వతీ దేవి*

*మినియాపోలిస్*

♣